

గోల్నాక మాజీ కార్పొరేటర్, తన సతీమణి కాలేరు పద్మతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్



ఓటు వేసిన కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్‌యాదవ్



ఓటు వేసిన కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

# పోలింగ్ ప్రశాంతం

- ఉదయం మందకొడిగా సాగి ... సాయంత్రానికి పుంజుకున్న పోలింగ్
- ఓటర్ స్లిప్పులు అందక వెనుదిరిగిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలు తెలియక తికమక పడిన మరికొంత మంది ఓటర్లు
- అక్కడక్కడ ఈవీఎంల మొరాయింపు.. వెంటనే సరిచేసిన అధికారులు
- నివాసం ఒకచోట ఉంటే ఓటు మరో చోట



ఓటు వేసేందుకు క్యూలో వేచి ఉన్న మహిళలు

అంబర్‌పేట/కాచిగూడ/గోల్నాక, నవంబర్ 30 : అంబర్‌పేట నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని 239 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 55.54 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ మొదలైన మొదటి రెండు గంటల్లో అంటే ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య మందకొడిగా సాగి కేవలం 7.12 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. చాలా మంది ఓటర్లు ఇండ్ల నుంచి బయటకు రాలేదు. తర్వాత రెండు గంటల్లో అంటే 9 నుంచి 11 మధ్య కొద్దిగా పుంజుకున్నది. అప్పుడు 14.83 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు మరికొంత వేగం పెరిగి 24.08 శాతం, ఒంటి గంట నుంచి 3 గంటల వరకు కొద్దిగా పుంజుకొని 34.30 శాతం పోలింగ్ నమోదైంది. ఏ పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లినా క్యూ లైన్లు కనిపించాయి. ఓటు వేయడానికి ప్రజలు అప్పుడు బయటకు వచ్చారు. సాయంత్రం 5 గంటల వరకు కూడా ఓటు వేయడానికి లైన్ ఉండటంతో వారికి తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి సమయం ఇచ్చారు. పోలింగ్ ముగిసేసరికి అంటే ఐదు గంటల వరకు 40.68 శాతం పోలింగ్ నమోదైంది. అంటే మొత్తం 2,77,103 ఓట్లు ఉండగా, 1,12,753 ఓట్లు పోలయ్యాయి. 2018లో 55.54 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి 14.85 శాతం తగ్గింది. ఇదిలా ఉండగా, నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట డివిజన్ల పరిధిలో ఉన్న పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ సరళిని పోటీలో ఉన్న ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్, బీజేపీ అభ్యర్థి సి.కృష్ణయాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి సి.రోహిన్‌రెడ్డి పరిశీలించారు. కాలేరు వెంకటేశ్ గోల్నాకలోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ దంపతులు అంబర్‌పేట జీహెచ్ఎంసీ మైదానంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్పొరేటర్లు కన్నె ఉమారమేశ్ యాదవ్, ఎ.అమృత, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మవెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



కాచిగూడలో ఓటు వేసిన బీఆర్ఎస్ నాయకులు



ఓటు వేయడానికి వచ్చిన 92 ఏండ్ల వృద్ధుడు

## పోలింగ్ విశేషాలు

- అంబర్‌పేట నియోజకవర్గంలోని 239 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 6 గంటలకు మాక్ పోలింగ్ అనంతరం 7 గంటలకు పోలింగ్ మొదలైంది. ఉదయం నుంచి మందకొడిగా సాగినా సాయంత్రం వరకు పుంజుకున్నది.
- మొదటి గంట వరకు చాలా పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం, వీవీ ప్యాట్‌లు మొరాయించాయి. ప్రధానంగా డీడీ కాలనీలోని హోటల్ మేనేజ్‌మెంట్ బూత్ నంబర్ 19లో గంట వరకు ఈవీఎంలు మొరాయించాయి. దీంతో చాలా మంది ఓటర్లు వెనుదిరిగారు. కాచిగూడ నృపతుంగ కళాశాల బూత్‌లో కూడా గంట వరకు ఈవీఎంలు మొరాయించాయి. టెక్నీషియన్లు వచ్చి బాగు చేశారు.
- చాలా మంది ఓటర్లు తమకు ఏ పోలింగ్ బూత్‌లో ఓటు ఉందో తెలియక తికమకపడ్డారు. ఎప్పుడు ఓటు వేసే కేంద్రానికి వెళితే అక్కడ ఓటు లేకపోవడంతో వెనుదిరిగారు.
- ఒక్క ఇంట్లో ముగ్గురు ఉంటే ఒక్కొక్కరి ఓటు ఒక్కో పోలింగ్ బూత్‌లో పడింది. బాగ్‌అంబర్‌పేట బతుకమ్మకుంటలో ఈ పరిస్థితి నెలకొంది. ఇలా భర్త ఒక చోట, భార్య ఒకచోట, పిల్లలు మనోచోట ఓటు వేయాల్సివచ్చింది.
- దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద వీల్ చైర్, వారిని తీసుకురావడానికి వాహనాలను ఏర్పాటు చేశారు.
- కొత్తగా ఓటు వచ్చిన వారు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



లకోటియా పాఠశాలలో ఓటు వేసిన దివ్యాంగుడు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు



బౌద్ధనగర్‌లో పర్యటిస్తున్న పద్మారావు



తార్నాకలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న పద్మారావు



మెట్టుగూడలో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ రాసూరి సునీత



ఓటు హక్కును వినియోగించుకున్న బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ



ఎమ్‌సీహెచ్ క్వార్టర్స్‌లో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర నోడల్ అధికారి శైలజ. చిత్రంలో సిటీ నోడల్ అధికారి రాజేందర్, డీపీఓ శ్రీనాథ్, తదితరులు



అడ్డగుట్టలో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి దంపతులు



విజయపురి కాలనీలో ఓటు వేసిన బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి రాజేష్ గౌడ్



సితాఫల్‌మండిలో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ సామల హేమ ←

ఓటు వేసిన ఆటో కార్మికురాలు →

